# మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం



**నేటి మధ్యాహ్నం నుంచి అమలు**

- పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనే అనుమతి
- ఉమ్మడి జిల్లాలో రోజుకు 70 వేల మంది మహిళల ప్రయాణం
- రూ.50 లక్షల వరకు ప్రభుత్వంపై భారం

నల్లగొండ సిటీ, డిసెంబర్ 8 : ఆర్టీసీ బస్సులో మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగా ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు బస్సుల్లో రాష్ట్ర సరిహద్దు వరకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. ఎలాంటి టికెట్ తీసుకోవాల్సిన అవసరం లేదు. ఇందుకోసం కండక్టర్‌కు మహిళలు ఆధార్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించాల్సి ఉంటుంది. శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి మహిళలకు ఉచితంగా ప్రయాణించేలా ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. అయితే రాష్ట్రం దాటితే మాత్రం టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. వయస్సుతో సంబంధం లేకుండా మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఫ్రీ జర్నీ అవకాశం కల్పించారు.

నల్లగొండ ఉమ్మడి జిల్లాలో 7 డిపోల పరిధిలో 521 బస్సులు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులు ఉండగా వాటిలో అందులో 377 పల్లె వెలుగు, 144 ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఉన్నాయి. ఆయా సర్వీసుల్లో సుమారుగా ప్రతి రోజు 70 వేల మంది మహిళలు ప్రయాణిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పించిన ఉచిత ప్రయాణంతో మరి కొంత మంది పెరగవచ్చని అంచనా. దాంతో రీజియన్ నుంచి సుమారు రోజుకు రూ. 50 లక్షల వరకు ప్రభుత్వంపై భారం పడనుంది.

### ఉచిత ప్రయాణానికి ఏర్పాట్లు చేశాం

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళలు టికెట్ లేకుండా ప్రయాణించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశాం. రాష్ట్ర సరిహద్దు వరకు ఎలాంటి టికెట్ లేకుండా ప్రయాణం చేయవచ్చు. వేరే రాష్ట్రం వెళ్తే టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. దీనిని మహిళ ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి.

– శ్రీదేవి, ఆర్ ఎం

## మహిళల్లో సృజనాత్మకను వెలికితీయాలి

- మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి

నీలగిరి, డిసెంబర్ 8: మహిళల్లో సృజనాత్మకను వెలికితీయాలని నల్లగొండ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి అన్నారు. స్థానిక టీఎన్‌జీఓస్ భవన్‌లో శుక్రవారం నల్లగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ రాజకీయంగా, ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాల్లో ముందుండాలని అందుకు ప్రధాన అయుధం చదువేనని అన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాలు నిషేధించేందుకు 18 యేండ్ల లోపు అమ్మాయి వివరాలు ప్రతి అంగన్‌వాడీ నమోదు చేసుకుని వారిని పర్యవేక్షించాలన్నారు. చాలా గ్రామాల్లో భ్రూణ హత్యలు జరుగుతున్నాయని వాటిపై మహిళలను చైతన్యం చేయాలన్నారు. బేటి బడావో బేటీ పడావో కార్యక్రమాలను ఆమె వివరించారు. మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి గురించి వివరించారు. సమావేశంలో సీడీపీఓ తూముల నిర్మల, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ సతీశ్, ఝాన్సీరాణి, సూపర్‌వైజర్లు పార్వతి, మల్లేశ్వరి, లక్ష్మి, మంజుల, శ్రీలత, వినోదకుమారి, యాదమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి

## అమరుల త్యాగాలను గుర్తించడం అభినందనీయం

నార్కట్‌పల్లి, డిసెంబర్ 8: 1969 తెలంగాణ సాయుధ పోరాట అమరుల త్యాగాలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించడం అభినందనీయమని తెలంగాణ సాయుధ పోరాట సంఘం అధ్యక్షుడు, సీపీఎం సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు బొమ్మ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపేందుకు సూర్యాపేట నుంచి హైదరాబాద్‌కు వెళ్తూ నార్కట్‌పల్లి దుర్గా హోటల్ వద్ద ఆగి 1969 సాయుధ పోరాట దళ అధ్యక్షుడిగా పనిచేసిన దేవరశెట్టి మధుసూదన్, శారదాంబ దంపతుల చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దేవత్ కిషన్ నాయక్, చేను పెద్దయ్య, కొత్త గురువయ్య, మిరియాల మధుసూదన్, నాసిని నర్సింహారావు, చామల జగదీశ్, బత్తుల కమలమ్మ, బంధు రుద్రమ్మ, బెత్తం భద్రమ్మ, దేవరశెట్టి నారాయణ, రాజు పాల్గొన్నారు.



మధుసూదన్, శారదాంబ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న లక్ష్మీనారాయణ

## గ్రీన్ గ్రోవ్‌లో విద్యార్థులకు లెడ్ కాన్ఫరెన్స్

చిట్యాల, డిసెంబర్ 8 : చిట్యాలలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు లెడ్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారు తయారు చేసిన విద్యా వైజ్ఞానిక వస్తువులను ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. పాఠశాల చైర్మన్ బండి వీణాఅనిల్‌రెడ్డి, డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్‌రెడ్డి, ఏఓ పోలా గోవర్ధన్, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



జడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందిస్తున్న ఆలయ చైర్మన్ పైళ్ల ఉపేందర్‌రెడ్డి

## 10న సుంకిశాలలో వేంకటేశ్వరస్వామి కల్యాణం

వలిగొండ, డిసెంబర్ 8 : మండలంలోని సుంకిశాల గ్రామంలో వేంకటెశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, రుత్వికరణం, రక్షాబంధనము, అంకురార్పణం, నివేదన, తీర్థప్రసాద గోష్టి జరిపారు. అనంతరం 10న నిర్వహించే స్వామి వారి కల్యాణానికి రావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి ఆలయ కమిటి చైర్మన్ పైళ్ల ఉపేందర్ రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు.

## ఆర్థిక సాయం

భువనగిరి కలెక్టరేట్, డిసెంబర్ 8 : మండలంలోని చందుపట్లకు చెందిన తోటకూరి యాదయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. పీఏసీఎస్ చందుపట్ల బ్యాంకు సభ్యులు డివిడెండ్ నిధి నుంచి రూ.30వేల ఆర్థిక సాయాన్ని శుక్రవారం ఆయన కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్ సుబ్బారు మహేందర్, బల్గూరి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

రామగిరి, డిసెంబర్ 8 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవనంలో శుక్రవారం నిర్వహించిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో రెండు ప్రధానమైన పార్టీల మధ్య పోటీ చూశారని తెలిపారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. నిత్యం ప్రజల పక్షంలో ఉండి సీపీఎం పని చేస్తుందన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జూలకంటి రంగారెడ్డి

## 'దళిత మహిళను హత్య చేసిన వారిని శిక్షించాలి'

నీలగిరి, డిసెంబర్ 8: నల్లగొండ మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన వల్లందాసు మంజులను రాళ్లతో మోది దారుణంగా హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు బకరం శ్రీనివాస్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు మానుపాటి భిక్షం డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మృతురాలి కుమారుడుతో కలిసి స్థానిక అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత మహిళలపై దారుణ సంఘటనలు జరుగుతున్నాయని, అఘాయిత్యాలకు పాల్పడిన నిందితులు మాత్రం యథేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. నిందితులపైన హత్య, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, మంజుల కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 3 ఎకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను, విద్యార్థి సంఘం అధ్యక్షుడు కొండేటి మురళి, కత్తుల సన్నీ, పోతేపాక సహదేవ, వెలుగుపల్లి గ్రామ వార్డు సభ్యులు పోతేపాక కిరణ్, పోతేపాక సతీశ్, నాగార్జున, బ్రహ్మచారి గ్రామస్తులు పోతేపాక యాదయ్య పోతేపాక లింగయ్య, పోతేపాక రవి, పోతేపాక సైదులు, పోతేపాక నవీన్, చింతపల్లి వెంకన్న, కండే యాదగిరి పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

### అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

చిట్యాల : దళిత మహిళను హత్య చేసిన వహీద్‌తోపాటు ఇతర నేరస్తులను కఠినంగా శిక్షించాలని ఎంఎస్‌ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి చేగూరి గణేశ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దోషులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, మృతురాలి కుటుంబానికి రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియాతోపాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశాడు.

## ఆక్సిజన్ మిషన్ ప్రారంభం

చిట్యాల డిసెంబర్ 8 : రోటరీ క్లబ్ తరుపున రోగుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత ఆక్సిజన్ మిషన్‌ను ఆ క్లబ్ చిట్యాల అధ్యక్షుడు గుండెబోయిన సైదులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐబీఎన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన మిషన్‌ను ఉపయోగించుకొని తిరిగి క్లబ్ పంపించాలని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, కోశాధికారి ఎడ్ల శ్రీశైలం, సహాయ కార్యదర్శులు జంగిలి సైదులు, కంబాపల్లి సత్యనారాయణ, గాలి యాదగిరి, రాజు, నల్ల మహేశ్ పాల్గొన్నారు.



ఆక్సిజన్ మిషన్‌ను ప్రారంభిస్తున్న సైదులు

## పోచంపల్లిని సందర్శించిన అధికారులు



భూదాన్‌పోచంపల్లిలో చేనేత మగ్గాన్ని పరిశీలిస్తున్న అధికారులు

భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 8 : చేనేత ఇక్కత్ వస్త్రాలకు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన భూదాన్‌పోచంపల్లిని యూఎన్‌డీఎఫ్(యునైటెడ్ నేషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం) అధికారులు రుచి పంత్, మోనాలిసా శుక్రవారం సందర్శించారు. టూరిజం సెంటర్‌లో భూదానోద్యమానికి సంబంధించిన చిత్రాలు, చేనేత మగ్గాలను పరిశీలించారు. చేనేత కార్మికుల ఇండ్లకు వెళ్లి మగ్గాలు, వస్త్రాల తయారీ, రంగుల అద్దకం గురించి తెలుసుకున్నారు. చేనేత కళాకారుల నైపుణ్యం అద్భుతంగా ఉందని కొనియాడా రు. వారి వెంట టై అండ్ డై అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భారత లవకుమార్, ప్రతినిధులు నర్సింహ, ఉన్నారు.

**BEFORE THE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT : HYDERABAD**

**FA.No. 288 OF 2023**
**Against**
**CC.No. 30 OF 2018**

(On the file of the District Consumer Disputes Redressal Commission, Nalgonda)

Between:
Bajaj Allianz General Insurance Co. Ltd
Rep. by its Claims Manager
...Appellant/Opp. Party
AND
Shaik Afsar Begum ...Respondent/Complainant

To
Shaik Afsar Begum,
W/o. Late Maqbool, Age 50 Yrs,
Occ. House Hold, R/o. H.No. 5-9-154,
Manyamchalka, Nalgonda Town & District.

This is to inform you that aggrieved by the Order of the DCC-Nalgonda in the above CC M/s. Bajaj Allianz General Insurance Co. Ltd filed the above appeal. As the notices sent to you were returned with an endorsement "No such person in this address" the Hon'ble Telangana State Commission ordered publication to inform you that the above Appeal has been filed against you. Hence, it is ordered by the **Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission, Eruvaka Bhavan, Anand Nagar Colony Rd, Khairatabad, Hyderabad, TS-500004** to appear before the above mentioned Commission on 28-12-2023 by 10.30 a.m, otherwise the said appeal will be decided in your absence.

COUNSEL FOR THE PETITIONER/APPELLANT
**Sd/- Smt. S.N.PADMINI**
F.No.206, Swathi Rukmini Towers,
Kamalanagar, Rd.No.5, Dilsukhnagar,
Hyderabad-60, 9246213639

HYDERABAD
Dt.09-12-2023